విషయము నెం. 69 :



రి.క.నెం.124/87/హెచ్2,

విషయము :- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - చినముషిడివాడ గ్రామములో సర్వే నెం.113లో నున్న భూమికి లేఅవుట్ క్రమబద్ధము చేయుటకు శ్రీ బి.ఎస్.రావు పెట్టుకున్న యింటి ప్లాను దరఖాస్తును ఆమోదము చేయుట గురించి.

---

చినముషిడివాడ గ్రామ పంచాయితి సర్పంచ్ వారు తమ లేఖ తే/22-1-1987దిలో సర్వే నెం.113/పార్టులో నున్న శ్రీ బి.ఎస్.రావు గారు పెట్టుకున్న యింటి ప్లాను దరఖాస్తును నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు పంపియున్నారు.

ఈ యింటి ప్లానుల దరఖాస్తును క్షుణ్ణముగా పరిశీలించి ఆ స్థలము ఆమోదించని లేఅవుట్‌లో పడినందువలనను మరియు సరియైన రహదారి అక్కడ లేనందువలనను ఆ ఇంటి ప్లానును ఆమోదించకుండా మొదటి తిరస్కరించిరి.

చినముషిడివాడ గ్రామంలో సర్వే నెం.113లో యిల్లు కట్టుకొనుటకు గతంలో శ్రీ ఎస్.నాగేశ్వర రావు మండల రెవెన్యూ అధికారి మరియు శ్రీ వై.సత్యనారాయణ, అసిస్టెంటు డైరెక్టరు సర్వే లేండు రికార్డ్సు, విశాఖపట్నం వారు పెట్టుకున్న యింటి ప్లానులను ఆ స్థలం ఆమోదించని లేఅవుట్‌లో పడినందున సరియైన రహదారి లేనందున వారి ప్లానును కూడా నిరాకరించడమైనది. తదుపరి వారు లేఅవుటును క్రమబద్ధం చేయుటకు లేఅవుట్ ప్లానును సమర్పించగా సర్వే నెం.113లో ఎ.0-50 సెంట్లు భూమిని మాత్రమే క్రమబద్ధం చేసి మిగతా లేఅవుట్‌ను క్రమబద్ధం చేయవలెను.

ప్రస్తుతము మరల శ్రీ బి.యస్.రావు గారు యింటి ప్లాను దరఖాస్తును పెట్టుకొనిరి. ఆ స్థలం క్రమబద్ధం చేయని మిగతా లేఅవుట్‌లోనున్న స్థలములో పడినది. గనుక ప్రస్తుతము సర్వే నెం.113, చినముషిడివాడలో నున్న భూమిని క్రమబద్ధం చేయవలసి యున్నది.

ముటాల ఉన్న ఖాళీ యిండ్ల స్థలములను, దృష్టిలో పెట్టుకొని క్రమబద్ధం చేయుటకు లేఅవుట్‌ను తయారు చేయడమైనది. యిందులో 20అడుగుల వెడల్పు రోడ్లకు బదులు (వారి అసలైన లేఅవుట్‌లో అన్ని రోడ్ల కొరకు 20అడుగుల వెడల్పు గల స్థలమును వదిలిరి) 24 అడుగుల వెడల్పు గల రోడ్లుగాను, 30 అడుగుల లింక్ రోడ్లును చూపించడమైనది. శ్రీ బి.ఎస్.రావు గారి స్థలము 20అడుగులు ప్రతిపాదించబడిన రోడ్డునకు ఆనుకొని ఉన్నది.

క్రమబద్ధం చేయవలసిన ఈ లేఅవుట్ యొక్క మొత్తం స్థలము ఎ.4-15 సెంట్లు సర్వే నెం.113/పార్టులో క్రమబద్ధం చేయవలసిన స్థలములో వేయవలసిన రోడ్ల ప్లానును తయారు చేయడమైనది. ఆమోదము పొందిన లేఅవుట్ ప్లానును యింజనీరింగ్ శాఖ వారికి రోడ్లు, కాలువల త్రవ్వకము, విద్యుత్ మొదలగు సౌకర్యముల కొరకు అగు ఖర్చును అంచనా వేయుటకు పంపించవలసి యున్నది. ఈ డబ్బును యింటి ప్లానుల ఆమోదము కొరకు పెట్టుకొన్న దరఖాస్తుదారుల నుండి వసూలు చేయవలసి యున్నది. ఈ స్థలముల యజమానులు 50 శాతం డెవలప్‌మెంటు కాస్టును కట్టినయెడల ఈ లేఅవుట్‌ను క్రమబద్ధం చేసి, శ్రీ బి.ఎస్.రావు మరియు తదితరుల దరఖాస్తులను పరిశీలించుట జరుగును.

చినముషిడివాడ గ్రామంలో సర్వే నెం.113/పార్టులో నున్న భూమిని క్రమబద్ధం చేయుట కొరకు నగరాభివృద్ధి సంస్థ ఆమోదంనకై ఉంచడ

69

69 లేఔట్‌ను క్రమబద్ధీకరణ జరిగిన తరువాత మొత్తం లేఔట్ యొక్క అభివృద్ధి సుంకములో 50 శాతం అభివృద్ధి సుంకము చెల్లించు ప్రాతిపదికపై శ్రీ బి.యస్.రావు మరియు యితరులు పెట్టుకొన్న కట్టడముల దరఖాస్తులను ఆమోదించవలసినదిగా తీర్మానించడమైనది.

అధ్యక్షులు.